WWW.EPAPER.MAHADAILY.COM
మహా పత్రిక
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
27-5-2025



# మమ్మల్ని ఆదుకోండి ఓ తల్లి కన్నీటి ఆవేదన



28 ఏళ్లగా దివ్యాంగ కుమారున్ని కంటికి రెప్పలా కాపాడుకుంటున్న తల్లి 05

03




## విద్యుత్ కార్మికులకు కోటి ప్రమాద బీమా

విద్యుత్ కార్మికులకు కోటి రూపాయలకు పైబడి ప్రమాద బీమా అందించడం దేశ చరిత్రలోనే ఒక రికార్డు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఉదయం ప్రజాభవన్ లో ఎన్పీడీసీఎల్ పరిధిలో విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన జోగు నరేష్ కుటుంబ సభ్యులకు కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కు తో పాటు విద్యుత్ శాఖలో రమేష్ శ్రీమతికి కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేసిన సందర్భంగా డిప్యూటీ సీఎం ప్రసంగించారు.

## ఏసీబీ దాడి

### సబ్ రిజిస్ట్రార్ అరుణ అరెస్టు...
### గిఫ్ట్ డీడ్‌కు రూ.50 వేలు డిమాండ్..
### ఏసీబీకి చిక్కిన అధికారి

ప్రజల అవసరాల కోసం నిత్యం పనిచేయాల్సిన ప్రభుత్వ కార్యాలయాల్లో, మరీ ముఖ్యంగా ప్రజల ఆస్తుల రిజిస్ట్రేషన్లను నిర్వహించే సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతి రెచ్చిపోతున్న ఉదాహరణగా సోమవారం చోటు చేసుకున్న ఘటన సంచలనం రేపుతోంది.

04





07

# గర్భస్రావాల ముఠాలు

## పుట్టకముందే ఆడబిడ్డల అంతం

- కడుపులోనే కడతేర్చిన కోరికలు
- లింగ నిర్ధారణ వెనుక లాలసల దోపిడీ
- నిబంధనలు నామరూపాలకే పరిమితం
- వైద్యశాఖ నిర్వీర్యత—ప్రాణాలు నష్టం
- పరిమితి దాటి వ్యాపారంగా మారిన వైద్యం

ఖమ్మం, మహా

పుట్టకముందే ప్రాణాలు పోతున్నాయి. కన్నీటి వెనుక వ్యాపారాలు దాగున్నాయి. ఖమ్మం జిల్లాలో నిబంధనల్ని పక్కనబెట్టి లాభాల కోసం నడుస్తున్న లింగ నిర్ధారణ గర్భస్రావ ముఠాల ఎన్నెన్నో ... మానవతా విలువల్ని త్రోసిపుచ్చిన వ్యాపార విధానం... వ్యవస్థికంగా ఆడబిడ్డల అస్తిత్వాన్ని కొల్లగొడుతోంది. చట్టాలున్నా, నిబంధనలున్నా... అవన్నీ అపహాస్యం అయ్యేలా వ్యవహారాలు జరుగుతున్నాయి. ఒక ముఠా – ఒక మిషన్ – ఒక మృత్యుఝంఝూవాతంలా మారిన స్కానింగ్ సెంటర్లు, నర్సింగ్ హోములు, ప్రైవేట్ ఆసుపత్రులు కలిసిపోయిన రక్త చరిత్రను ఇది వెల్లడిస్తోంది.

### స్కానింగ్ బల్లపై పసిబిడ్డల భవిష్యత్...

ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా దాదాపు 1000పైగా హాస్పిటల్స్ ఉన్నప్పటికీ 300 స్కానింగ్ సెంటర్ లో ఉన్నాయి. ఒక గర్భవతి స్కానింగ్‌కు వచ్చినప్పుడు అక్కడి సిబ్బంది 'మీకు మగబిడ్డ కావాలా, ఆడబిడ్డా?' అని నేరుగా అడగడం మొదలవుతుంది. ఇది అధికారికంగా గర్భపరీక్ష కాదు – ఇది లింగ నిర్ధారణకు తెర వెనుక నడిచే అసభ్య చర్చ. 'ఆడ' అని తేలితే వెంటనే 'సురక్షితంగా తొలగించేస్తాం... ఎవరికీ తెలియదు' అంటూ భరోసా ఇస్తారు. అందుకు రూ.20 వేలు నుంచి రూ.50 వేలు వసూలు చేస్తారు.

# అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ

**ఖమ్మం, మహా:** ప్రజల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన బి. సీతమ్మ, షేక్ రజియా సుల్తానా, ఎం.సావిత్రి తమకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు రెండవ లిస్ట్ లోకి వెళ్ళాయని పంచాయతీ కార్యదర్శి చెబుతున్నారని, తమకు ఇందిరమ్మ ఇళ్లు మొదటి దశలోనే ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ కు రాస్తూ విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.వేంసూరు మండలం కుంచుపర్తి గ్రామానికి చెందిన కర్ణి దుర్గ తాను పూరి గుడిసెలో ఉంటున్నానని, తనకు ఇందిరమ్మ ఇళ్లు



మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ విచారించి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.బోనకల్ మండలం తూటికుంట్ల గ్రామానికి చెందిన పి. రాంబాబు గ్రామంలో ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన పనులలో స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ, విచారణ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ బోనకల్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ లు తెలిపారు.తల్లాడ మండలం బాలప్పేట గ్రామానికి చెందిన జి. వీరయ్య తాను 2008 నుంచి బాలప్పేట గ్రామంలో ఉపాధి హామీ పథకం క్రింద సీనియర్ మేట్ గా పని చేస్తున్నానని, తనకు ఫీల్డ్ అసిస్టెంట్ గా ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ప్రజల సమస్యలపై స్పందించిన కమిషనర్

**ఖమ్మం, మహా:** ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అభిలాష్ అగస్త్య ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ప్రతి దరఖాస్తుదారుతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి సమస్యలు వివరంగా తెలుసుకున్నారు. సంబంధిత శాఖల అధికారులను పిలిపించి వెంటనే చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. కమాన్ బజార్‌కు చెందిన సత్యం గారు పన్ను ఎక్కువగా రావడం వల్ల ఫిర్యాదు చేయగా, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌ను పిలిపించి సమస్యను పరిష్కరించాలన్నారు. రామన్నపేటకు చెందిన అశోక్ గారు ఇంటి నెంబర్ తప్పుగా ఉండడాన్ని కమిషనర్ గమనించి, సంబంధిత అధికారికి దరఖాస్తు అప్పగించారు.యూపీహెచ్ కాలనీకి చెందిన లక్ష్మాచారి



ఇంటి పన్ను ఇతరులతో పోలిస్తే ఎక్కువగా ఉందని పేర్కొనగా, కమిషనర్ విచారణకు ఆదేశించారు. 17వ డివిజన్‌లో చెట్లు రోడ్డుపైకి వంగి ఉండటంతో రాకపోకలకు అంతరాయం కలుగుతోందని వచ్చిన ఫిర్యాదుపై, సానిటరీ సూపర్వైజర్‌ను పంపించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

## మే 28న జాబ్ మేళా నిర్వహణ

**ఖమ్మం, మహా:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 28న బుధవారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎన్. మాధవి సోమవారం తెలిపారు.ఏ.యు. స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లో సెంటర్ మేనేజర్/ఈ.ఆర్.ఓ./ఎల్.పి.ఓ. సంబంధిత 20 ఖాళీల ఉద్యోగాలకు 18 నుండి 35 సంవత్సరాల వయస్సు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ అర్హత గల పురుష అభ్యర్థులు, శ్రీరామ్ చిట్స్ అండ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ సంబంధిత 50 ఖాళీల ఉద్యోగాలకు 20 నుండి 35 సంవత్సరాల వయస్సు, డిగ్రీ అర్హత గల పురుష అభ్యర్థులు అర్హులని, ఇట్టి ఉద్యోగ ఖాళీలు ఖమ్మం నందు ఉన్నాయని, ఎంపికైన వారికి వేతనం 15 వేల నుండి 20 వేల వరకు ఉంటుందని తెలిపారు.మొత్తం 70 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి కల్పన అధికారిణి పేర్కొన్నారు.

## ఖమ్మం ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడిగా కంభంపాటి

**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏనుకూర్ గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక సేవాకారుడు కంభంపాటి శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ మేరకు ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు పసుమర్తి చంద్రరావు అధికారికంగా ఆదేశాలు జారీ చేశారు.ఈ నియామకంపై స్పందించిన శ్రీనివాసరావు, జూన్ 8వ తేదీన కల్లూరు పట్టణంలో జరిగే జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రమాణ స్వీకార సభలో నూతన బాధ్యతలను స్వీకరించనున్నట్లు



తెలిపారు.కంభంపాటి శ్రీనివాసరావుకు సమాజ సేవ, నాయకత్వ రంగాల్లో విశేష అనుభవం ఉంది. గతంలో ఆయన నలుగురుసార్లు జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా, అలాగే రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా సేవలందించారు. ప్రస్తుతం ఏనుకూరు ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షునిగా కూడా ఆయన భాధ్యతలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా నియామకాన్ని మనస్పూర్తిగా స్వీకరించిన శ్రీనివాసరావు, "సంఘం అభివృద్ధి, సామాజిక ఎదుగుదల కోసం నా శక్తి సామర్థ్యాలను నిస్వార్థంగా అంకితపరిస్తాను. జిల్లా అధ్యక్షుడు పసుమర్తి చంద్రరావు కి, రాష్ట్ర నాయకులు దోసపాటి వెంకటేశ్వరరావు, వనమా విశ్వేశ్వరరావులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు," అని తెలిపారు.ఆర్యవైశ్య సంఘం సదస్సు నేపథ్యంలో ఈ నియామకం గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సానుకూల స్పందనను కలిగిస్తోంది. సంఘాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో శ్రీనివాసరావు చేపట్టనున్న కార్యకలాపాల పట్ల మహాసభ నేతలతో పాటు సామాన్య సభ్యుల్లోనూ ఆశాభావం నెలకొంది.

## ఖమ్మంపాడులో రైతులకు జీలుగుల పంపిణీ

**మధిర, మహా:** ఖమ్మంపాడు లో రైతులకు ఏ డి ఏ విజయ్ చంద్ర చేతుల మీదుగా ఖమ్మంపాడు సొసైటీలో రైతులకు జీలుగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు జీలుగులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దీనివలన రసాయన ఎరువుల ఉపయోగం తగ్గుతుందన్నారు. గ్రామంలో గతంలో జీలుగుల



పంపిణీ పక్కదారి పట్టిందని ఆరోపణలు ఉన్నాయని, కావున జీలుగులు పంపిణీ రైతులకు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఏడిఏ విజయ చంద్ర ఖమ్మంపాడు ఏఈఓ ను ఆదేశించారు. అంతేకాక జీలుగుల పంపిణీ విషయాల్లో ఫీల్డ్ సర్వే చేయాలన్నారు. సుబాబులు రైతులకు జీలుగులు పంపిణీ చేయరాదన్నారు. జీలుగులు పంపిణీ ని సక్రమంగా అందేలా సహకరించాలని రైతులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలోఖమ్మంపాడు ఏ ఈ ఓ సిహెచ్ సుష్మ, ఖమ్మంపాడు పిఏసిఎస్ సీఈవో శ్రీనివాసరెడ్డి, సిహెచ్ లక్ష్మి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## శానిటేషన్ కార్మికుల శిక్షణ కార్యక్రమం



**ఖమ్మం, మహా:** మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో, నమస్తే సంస్థ సహకారంతో నగర శుభ్రతా సిబ్బందికి ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మురుగునీటి వ్యవస్థను సురక్షితంగా నిర్వహించటం, స్లడ్జ్ శుభ్రం చేయడం, శుభ్రత పనులకు అవసరమైన పరికరాల వాడకం, ప్రమాదాలను ఎలా నివారించుకోవాలి వంటి విషయాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో శానిటేషన్ సిబ్బందికి మురుగు లైన్లను ఎలా శుభ్రం చేయాలో ప్రత్యక్షంగా చూపిస్తూ శిక్షణ ఇస్తున్నారు. ముఖ్యంగా గ్లోవ్స్, బూట్లు, మాస్కులు, ప్రొటెక్షన్ డ్రెస్ వంటివి ధరించడం వల్ల ఆరోగ్య సమస్యలు రాకుండా చూసుకోవచ్చని వివరించారు.

## సత్తుపల్లిలో రైతులకు చెక్కుల పంపిణీ



**సత్తుపల్లి, మహా:** సత్తుపల్లి పట్టణంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, సింగరేణి ఎన్టీఆర్ కెనాల్ కోసం భూములు కోల్పోయిన సుమారు 25 మంది రైతులకు రూ. 25 లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేశారు.సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేయగా, రైతులు గత ప్రభుత్వ సమయంలో ఏడు సంవత్సరాలుగా తిరుగుతూ మొక్కజోక్కలు చేసినా స్పందన లేకపోయిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత స్థానిక ఎమ్మెల్యే రాగమయి గారు రైతుల సమస్యలు గుర్తించి, పెండింగ్‌లో ఉన్న నష్ట పరిహార చెక్కులు అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు సుబ్బారెడ్డి భీమిశెట్టి, నరేంద్ర రెడ్డి, మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



సత్తుపల్లి, మహా.వేంసూరు మండలం జయలక్ష్మీపురం గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నగరకంటి నాగరాజు (38), బొల్లిపొగు కృష్ణ కుమార్ (13) పార్థివదేహాలను సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో సందర్శించిన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాఘమయి దయానంద్, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.


## అభివృద్ధి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే



**సత్తుపల్లి, మహా:** సత్తుపల్లి పట్టణంలోని ప్రజా అవసరాలను కేంద్రంగా చేసుకొని అభివృద్ధి పనులు జరుగుతున్న నేపథ్యంలో, శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ స్వయంగా పర్యటించి పలు నిర్మాణాలు, సేవలను సమీక్షించారు. ప్రజాప్రతినిధిగా మాత్రమే కాకుండా, ఓ అనుభవజ్ఞులైన డాక్టర్‌గా ఆమె తన మానవతా దృక్పథాన్ని చాటారు.పట్టణంలో నిర్మాణ దశలో ఉన్న నూతన నర్సింగ్ కాలేజీ, అంబేద్కర్ భవనాలను పరిశీలించిన ఎమ్మెల్యే రాగమయి , నిర్మాణాల పురోగతిపై సంబంధిత కాంట్రాక్టర్లతో మాట్లాడారు. నిర్మాణ పనుల నాణ్యత, వేగం, ప్రజలకు ఉపయోగపడే విధానాన్ని పర్యవేక్షించడంలో ఆమె దృష్టి నిలిచింది. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య విద్యా అవకాశాలు కల్పించాలనే దృక్పథంతో నర్సింగ్ కాలేజీ నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.

# విద్యుత్ కార్మికులకు కోటి ప్రమాద బీమా

- దేశ చరిత్రలోనే ఓ రికార్డు
- ఇందిరమ్మ ప్రభుత్వ ఆలోచనకు అద్దం పడుతుంది
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు





**ఖమ్మం, మహా:** విద్యుత్ కార్మికులకు కోటి రూపాయలకు పైబడి ప్రమాద బీమా అందించడం దేశ చరిత్రలోనే ఒక రికార్డు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఉదయం ప్రజాభవన్ లో ఎన్పీడీసీఎల్ పరిధిలో విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన జోగు నరేష్ కుటుంబ సభ్యులకు కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కు తో పాటు విద్యుత్ శాఖలో రమేష్ శ్రీమతికి కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేసిన సందర్భంగా డిప్యూటీ సీఎం ప్రసంగించారు. విద్యుత్ కార్మికునికి కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కును అందించడం కేవలం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం లోని సాధ్యం అయ్యింది అన్నారు. గతంలో కార్మికుల కోసం ఏ ప్రభుత్వం ఇంత గొప్పగా ఆలోచన, ప్రయత్నం చేయలేదని తమ ప్రభుత్వం వచ్చాకే ఇది సాధ్యం అయింది అన్నారు. ప్రమాద బీమా మరియు కారుణ్య నియామక పత్రం అందించడం ప్రభుత్వ ఆలోచనకు, కార్యాచరణకు , మానవీయ కోణానికి అద్దం పడుతుంది అన్నారు. కార్మికులకు ప్రమాద బీమా పథకాన్ని మొదట సింగరేణిలో ప్రవేశపెట్టి అనంతరం విద్యుత్ సంస్థల్లోనూ ఆచరణలోకి తీసుకువచ్చిన విషయాన్ని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. కోటి రూపాయల పైబడి ప్రమాద బీమా విద్యుత్ సంస్థలో పనిచేసే కార్మికుల అందరిలో ఓ కొత్త భరోసా నింపుతుంది అన్నారు. విద్యుత్ ఉద్యోగులు అంకితభావంతో రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని డిప్యూటీ సీఎం కోరారు. ప్రభుత్వ ఆలోచనను సమర్థవంతంగా అమలు చేసిన యెన్ పి డి సి ఎల్ సి యం డీ వరుణ్ రెడ్డిని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం అభినందించారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి విద్యుత్తు, బ్యాంకు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**ఖమ్మం సిటీ, మహా:** ప్రైవేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి( సీఎంఆర్ఎఫ్) చెక్కులను కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ సోమవారం పంపిణీ చేశారు. నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంపు కార్యాలయంలో ముగ్గురికి చెక్కులు అందజేశారు. నగరంలోని సారథి నగర్ కు చెందిన తంగేళ్లపల్లి కాంతమ్మకు రూ. 31వేలు, ముదిగొండ మండలం చిరుమర్రి కి చెందిన గాలి నాగమ్మకు రూ. 11వేలు, ఎర్రుపాలెం మండలం ఇనగాలికి చెందిన వేమిరెడ్డి జయమ్మకు రూ. 20 వేల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి భరోసా ఇస్తోందని, వేగవంతంగా చెక్కులు మంజూరు చేస్తోంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## శతాధిక వృద్ధుడు మృతి



**నేలకొండపల్లి, మే 26 మహా:** మండలం లోని మంగాపురంతండా కు చెందిన శతాధిక వృద్ధుడు భూక్యా పెద్ద సైదులు (100) సోమవారం మృతి చెందాడు. మృతుడు చెరువుమాధారం సొసైటీ డైరెక్టర్ గా పని చేశారు. ఆయన కు ఐదుగురు కుమారులు, ఇరువురు కుమార్తెలు ఉన్నారు. ఆయన మృతదేహం'ను పలువురు సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు.

మహా పత్రిక
ANN తెలుగు

# ఏసీబీ దాడి

## సబ్ రిజిస్ట్రార్ అరుణ అరెస్టు... గిఫ్ట్ డీడ్‌కు రూ.50 వేలు డిమాండ్.. ఏసీబీకి చిక్కిన అధికారి



**ఖమ్మం, మహా:** ప్రజల అవసరాల కోసం నిత్యం పనిచేయాల్సిన ప్రభుత్వ కార్యాలయాల్లో, మరీ ముఖ్యంగా ప్రజల ఆస్తుల రిజిస్ట్రేషన్లను నిర్వహించే సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతి రెచ్చిపోతున్న ఉదాహరణగా సోమవారం చోటు చేసుకున్న ఘటన సంచలనం రేపుతోంది. ఖమ్మం జిల్లా రూరల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారి అరుణ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడటం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.తల్లంపాడు గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనే రైతు తనకు చెందిన రెండు ఎకరాల భూమిని బహుమతిగా తన కుటుంబ సభ్యుడికి ఇవ్వాలని నిర్ణయించుకున్నాడు. దీనికోసం గిఫ్ట్ డీడ్ రూపంలో రిజిస్ట్రేషన్ అవసరం అయ్యింది. ఆయన ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సంప్రదించాడు.ఈ సమయంలో అక్కడ పనిచేస్తున్న సబ్ రిజిస్ట్రార్ అరుణ, పని చేయాలంటే రూ.50 వేలు ఇవ్వాలని స్పష్టంగా డిమాండ్ చేసినట్టు తెలిసింది. ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన సేవలను పొందేందుకు ఈ స్థాయిలో డబ్బు ఇవ్వాలని డిమాండ్ చేయడంపై శ్రీనివాస్ ఆగ్రహంతో ఏసీబీని ఆశ్రయించాడు. శ్రీనివాస్ ఫిర్యాదుతో స్పందించిన అవినీతి నిరోధక శాఖ అధికారులు ముందస్తు చర్యలు ప్రారంభించారు. వారి సూచనల మేరకు శ్రీనివాస్ సోమవారం నాడు రూ.30 వేలు లంచంగా ఇవ్వడానికి కార్యాలయానికి వెళ్లాడు. అదే సమయంలో ఏసీబీ బృందం కార్యాలయ పరిసరాల్లో తగిన ఏర్పాట్లు చేసుకొని తనిఖీలకు సిద్ధంగా ఉంది.అరుణ లంచం తీసుకుంటున్న క్షణంలోనే అధికారులు హుటాహుటిన ప్రవేశించి ఆమెను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నగదుతో పాటు, ఆమె నుంచి కొన్ని ముఖ్యమైన డాక్యుమెంట్లు, ఆధారాలను సేకరించారు. అనంతరం ఆమెను అదుపులోకి తీసుకుని ప్రశ్నించడం ప్రారంభించారు.లంచం ఘటనపై మరింత లోతుగా విచారణ జరిపేందుకు ఏసీబీ అధికారులు అరుణ నివాసం, కార్యాలయంలో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో లావాదేవీలకు సంబంధించిన కొన్ని డాక్యుమెంట్లు, ఇతర వివరాలు అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆధారాలన్నింటినీ పరిశీలించి కేసును మరింత బలంగా ముందుకు తీసుకెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ ఘటన ఒక్కటే కాదు, ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గతంలోనూ పలుమార్లు ప్రజలు అవినీతి అంశాలపై నిస్సహాయంగా మాట్లాడుకున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా భూముల రిజిస్ట్రేషన్, సర్టిఫికెట్ల జారీ, స్టాంప్ వెండర్ వ్యవహారాల్లో వేధింపులు ఎదురవుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు.ఈ వ్యవహారాన్ని చూసి "లంచం లేకుండా పని జరగదు" అన్న భయం ప్రజల్లో నెలకొనడం బాధాకరం. ప్రభుత్వ విధానాలు పారదర్శకంగా ఉన్నా, కొన్ని వ్యక్తులు తమ స్థాయిలో అధికారం దుర్వినియోగం చేస్తూ ప్రజలను వేధిస్తున్న వాస్తవం బయటపడుతోంది.సబ్‌రిజిస్ట్రార్ పదవి చిన్నది కాదు. ఇది ఒక ఆస్తి లావాదేవీలను చట్టబద్ధంగా నమోదు చేయాల్సిన బాధ్యత గల పదవి. ప్రజలు తమ జీవితాంతం సంపాదించిన భూమిని, ఇంటిని ఇతరుల పేర్లకు మారుస్తూ కీలక ఆధారాలపై సంతకాలు చేసే వ్యక్తే సబ్‌రిజిస్ట్రార్. అలాంటి పదవిలో ఉండి, కొంత డబ్బు కోసం న్యాయాన్ని తుంచిన విధానం ఆవేదన కలిగిస్తోంది.

## విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం



**దమ్మపేట ,మే26 మహా:** పట్టణ కేంద్రంలో సోమవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. స్థానిక మండల కేంద్రంలో గల వాసవి భవన్ నందు శరత్ మాక్స్ విజన్ ఖమ్మం ,మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం, వాసవి క్లబ్ గ్రేటర్ దమ్మపేట, వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు .ఈ నేపథ్యంలో ఉదయం 9 గంటల నుండి రెండు గంటల వరకు కొనసాగిన వైద్య శిబిరం నందు 82 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 17 మందికి ఆపరేషన్లు అవసరమవుతాయని వైద్య పరీక్షల నిర్వాహకులు విక్రమ్ సింగ్,ప్రశాంత్, శ్రీకాంత్ తెలిపారు .దానిలో ఏడు ఆపరేషన్లు ఉచితంగా నిర్వహిస్తామని ,వారంలో ఆపరేషన్ చేయించుకునే వారికి ఉచిత రవాణా కల్పిస్తామని హాస్పిటల్ వర్గాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జునరావు ,విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రావెల్లి అజయ్ కుమార్, చక్రపు సూర్యనారాయణ , సాంబయ్య, అంజయ్య, వాసవి క్లబ్ అధ్యక్షులు మందవల్లి సురేష్, చారుగళ్ళ ప్రదీప్ ,దొడ్డా వినోద్ ,పసుమర్తి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## సాయిరాం, మేడా మోహన్ రావు కుటుంబాలకు మాజీ ఎంపీ నామ పరామర్శ



**ఖమ్మం, మహా:** ఖమ్మం కార్పొరేషన్ మామిళ్లగూడెం వెంకటేశ్వరనగర్ వాస్తవ్యులు, ఓ ప్రముఖ దిన పత్రిక లో టౌన్ రిపోర్టర్ గా పని చేస్తున్న సాయిరాం సతీమణి ఆదివారం రాత్రి అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఇట్టి విషయం తెలిసిన బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. సాయి సతీమణి మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన నామ వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చండ్రుగొండ మండలం బిఆర్ఎస్ నాయకులు మేడ మోహన్ రావు మేనల్లుడు, గుర్రంగూడెం గ్రామ పంచాయతీ వాస్తవ్యులు గోదా చక్రధర్ భార్య ఊహ మృతి చెందిన విషయం తెలిసిన నామ, మోహన్ రావు తో ఫోన్లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకొని పరామర్శించారు. ఊహ ఆత్మకి శాంతి కలగాలని కోరుతూ ఆమె మృతి పట్ల నామ సంతాపం తెలిపారు.

## ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి



**ఖమ్మం, మహా:** తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి ఈ నెల 28న ఘనంగా జరపాలని ఆ పార్టీ పార్లమెంట్ నాయకులు ఖమ్మం పార్టీ కేంద్ర కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశంలో వెల్లడించారు, ఈ నెల 27,28,29 తేదీల్లో కడపలో తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు, అలాగే యువ మంత్రి వర్యులు లోకేష్ బాబు నేతృత్వంలో తెలుగువారి పండగ మహానాడు ఘనంగా జరుపుకుంటున్నామని దానిలో భాగంగా ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని పట్టణాలు నియోజకవర్గ, మండల గ్రామాల్లో ఆ మహనీయుని జయంతి ని ఘనంగా జరపుకోవాలని వారు కార్యకర్తలను కోరారు. గ్రామ గ్రామాన వాడ వాడలా జెండా ఎగురవేసి ఆ మహనీయునికి ఘన నివాలులుఅర్పించాలని.అలాగే తెలుగుదేశం అధినేత జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మరియు మంత్రి నారా లోకేష్ బాబు చేస్తున్న అభివృద్ధి పార్టీ చేసిన చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర, జిల్లా మండల గ్రామ నాయకులు ఎక్కడి వారు అక్కడ ప్రతి గ్రామంలో ఉత్సవాలు జరపాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో జిల్లా అడహక్ కమిటి సభ్యులు కొండబాల కరుణాకర్, లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు, మాజీ జిల్లా కమిటీ సభ్యులు నాగార్జున శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ పెనుగొండ ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హాయంలోనే సొంతింటి కల నెరవేరుతుంది



**నేలకొండపల్లి, మే 26 మహా:** కాంగ్రెస్ హాయంలోనే పేదల సొంతింటి కల నెరవేరుతుందని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు అన్నారు. మండలం లోని మోటాపురం లోని ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు సోమవారం మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. బీఆర్ఎస్ నుంచి 30 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి సాదరంగా అహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం పాటుపడుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మాయమాటలతో పబ్బం గడిపిందని అన్నారు. ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు శర వేగంగా పూర్తి చేయాలని సూచించారు. పార్టీలో చేరిన వారికి మంత్రి శ్రీనివాసరెడ్డి అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు, మండల నాయకులు వెంకన్న, బొందయ్య, వాసు, మధు తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ



**వైరా, మహా:** వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం సబ్సిడీతో జీలుగులు, జనుములు, పిండి పెసర విత్తనాలను రైతులకు అందజేస్తోందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి, టౌన్ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు, కట్ల రంగారావు, సూతకాని జైపాల్, దొడ్డ పుల్లయ్య, రాంపూర్ రోశయ్య, శీలం చంద్రశేఖర్ రెడ్డి, పాణితి శీను, నర్సనేని అశోక్, కట్ల సంతోష్, నాగన్న, బోయిన కృష్ణ, కోటారెడ్డి, ధర్నా రాజశేఖర్, చింతనపు రాంబాబు, పాలేటి నరసింహారావు, శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, సూరంపల్లి రామారావు, మంగీలాల్, రాయల పుల్లయ్య, ఏడుకొండలు, కొప్పురావురు శబరి, చార్లెస్, శంకర్ రాజు, తెల్లూరి విరయ్య తదితరులు పాల్గొన్నారు.అగ్రికల్చర్ శాఖ నుండి ఏడీఏ కరుణ శ్రీ, ఏవో ముజాఖాన్, ఏఈఓ సైదులు హాజరయ్యారు. రైతులు అధికంగా పాల్గొన్నారు.

## పేద ప్రజల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

**కామేపల్లి, మే, 26 మహా:** ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేద ప్రజల సంక్షేమం రైతుల అభివృద్ధి 1ప్రభుత్వ లక్ష్యమని ఇల్లెందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాష్ట్ర వ్యవసాయ అభివృద్ధి కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి అన్నారు, సోమవారం కామేపల్లి సొసైటీ కార్యాలయం నందు రైతులకు విత్తనాలు ఎరువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు సంక్షేమ పథకాలందించేందుకు చేందుకు ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని రైతులు ఆర్థిక అభివృద్ధి సాధించాలని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ అధికారుల సలహాల మేరకు పంటలు సాగు చేసి దిగుబడులను సాధించాలని తెలిపారు. అనంతరం కామేపల్లి రైతు వేదికలో ,సీఎం సహాయ నిధి రిలీఫ్ ఫండ్ చెక్కులను, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు, రాష్ట్రం సర్వ అభివృద్ధి లక్ష్యంగా రేవంత్ రెడ్డి అడుగులు వేస్తున్నారని తెలిపారు, గత బిఆర్ఎస్ పాలకులు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దివాళ తీయించారని అందిన కాడికి మంత్రులు, ప్రజా ప్రతినిధులు దోచుకొని తిన్నారని ఆరోపించారు, ఇది చాలదన్నట్లు ప్రభుత్వంపై అర్థం పర్థం లేని విమర్శలు చేస్తున్నారని అన్నారు,గత పాలకులు కుంభకోణాల్లో కూరకు పోయారని వారిని ఎవరు కాపాడలేరని వెల్లడించారు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్న ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు,బడుగు బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగుల కోసం రాజీవ్ యువ వికాసం పథకం రూపొందించామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండలపరిషత్ అభివృద్ధి అధికారి రవీందర్, తహసీల్దార్ సుధాకర్, మండల వ్యవసాయ అభివృద్ధి అధికారి తారదేవిడిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి , ఎస్సై సాయి కుమార్, కామేపల్లి సొసైటీ,. కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు గబ్రూ నాయక్, బావ్ సింగ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, జగన్నాథరెడ్డి,సునీత లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు డి సత్య నారాయణ,ఆర్ గోపిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# మమ్మల్ని ఆదుకోండి

# ఓ తల్లి కన్నీటి ఆవేదన

- 28 ఏళ్లగా దివ్యాంగ కుమారున్ని కంటికి రెప్పలా కాపాడుకుంటున్న తల్లి
- అందని ప్రభుత్వ సహాయంఎన్నికల్లో నాయకులు నా దివ్యాంగ కుమారుడు
- ఓటు వినియోగించుకుంటున్నారు ఉండటానికి గూడైనా కల్పించండి అంటూ ఆవేదన
- కేర్ టేకర్ వేతనం అందించి ఆదుకోవాలని భట్టి విక్రమార్కకు విజ్ఞప్తి



**మధిర, మహా:** నా కుమారుడిని ఆదుకోండి అంటూ ఓ తల్లి కన్నీటి పర్యంతమవుతున్న విషాద ఘటన ఖమ్మం జిల్లా మధిర పట్టణంలో చోటు చేసుకుంది.పుట్టుకతోనే కాళ్లు,చేతులు చచ్చుబడి వికలాంగుడిగా పుట్టిన కొడుకును ఓ తల్లి దాదాపు 28 ఏళ్లుగా కంటికి రెప్పలా కాపాడుకుంటోంది.ఒక పక్క కొడుకుని చూసుకుంటూనే కూలి పనులు వెళుతూ జీవనం సాగిస్తుంది. ఇటీవల కాలంలో ప్రభుత్వ పథకాలు కూడా అందకపోవడంతో జీవనం భారంగా మారింది.దీంతో శారద అనే ఆ మహిళ వికలాంగుడైన కొడుకుతో ప్రభుత్వ సాయం కోరుతూ ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగి అధికారు లకు వివరించిన తమ సమస్యలు విన్నా అధికారులు ప్రభుత్వ సహాయం అందించేటందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో కన్నీటి పర్యంతమైంది. మధిర పట్టణం ఎంప్లాయిస్ కాలనీకి చెందిన ముత్తారపు చిరంజీవి శారద దంపతులకు దివ్యాంగ కుమారుడు శ్రీనివాస్(28) కుమార్తె శివాని ఉన్నారు.శారదా భర్త ముత్తారపు చిరంజీవి అద్దెకు ఆటోను తీసుకొని నడుపుతున్నాడు అయితే ప్రభుత్వ ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేయడంతో ఆటోకి కిరాయిలు లేక కుటుంబ భారం మరింత కష్టంగా మారింది.ఓవైపు తన కుమార్తె పీజీ చదువుతుందని తనకు ఫీజులు కట్టే స్థితిలో కూడా లేమని శారద విలపించింది. వికలాంగుడైన కొడుకుకు వచ్చే పెన్షన్ 4 వేలు డైపర్లకు కూడా సరిపోవట్లేదని వాపోయింది.అంతేగాక 30 ఏళ్లగా వారు ఉండటానికి కనీసం సొంత ఇల్లు కూడా లేదని అద్దె ఇంట్లోనే ఉంటున్నామని అద్దె కట్టడానికి కూడా ఇబ్బంది పడుతు న్నామని ఆవేదన వ్యక్తం చేసింది.నా కుమారుడిని బాగు చేసుకోవడం కోసం హైదరాబాద్, విజయవాడలో అనేక హాస్పిటల్లో తిరిగిన ఫలితం దక్కలేదంది. ఎన్నికల ముందు నాయకులు హామీలు ఇచ్చి నా దివ్యంగా కుమారుడు శ్రీనివాసు ఓటును వినియోగించుకుంటున్నారు కానీ మాకు ఎవరూ న్యాయం చేయట్లేదు చెప్పుకొచ్చింది. స్థానిక ప్రజా ప్రతినిధి మల్లు భట్టి విక్రమార్క ప్రభుత్వం తరపున కనీసం మాకు ఉండటానికి గుడైనా కల్పించాలని,అలాగే కేర్ టేకర్ వేతనం ఇచ్చి ఆదుకోవాలని వేడుకుంటుంది.

## వైరాలో కారు ప్రమాదం



**వైరా, మహా:** ఖమ్మం జిల్లా వైరా మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సెంటర్లో కారు అదుపుతప్పి డివైడర్ను ఢీకొని పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు.ఏపీ కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం ఆర్బి కొత్తూరు గ్రామానికి చెందిన మన్యంక సత్యనారాయణ, దేవప్రసాద్లు హైదరాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి గాయపడిన వారిని అంబులెన్స్లో ఆస్పత్రికి తరలించారు. తృటిలో పెద్ద ప్రమాదం తప్పడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

## నేడు రైతులకు అవగాహనా , ఫార్మర్ రిజిస్ట్రేషన్ సదస్సు

**దమ్మపేట ,మే 26 మహా:** నేడు మల్లారం రైతు వేదికలో రైతులకు అవగాహన , ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వ్యవసాయ శాఖాధికారి చంద్రశేఖర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అశ్వారావుపేట వ్యవసాయ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు హాజరై ,రైతులకు అవసరమైన మేలు రకం వ్యవసాయ సాగు పద్ధతుల గురించి వివరిస్తారని తెలిపారు. అంతేగాక రైతులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను కూడా పూర్తి చేసుకోవాలని సూచించారు. అందుకు అవసరమైన ఆధారాలతో హాజరుకావాలని కోరారు.

6

Follow: @ANNTELUGU

27-5-2025

WWW.EPAPER.MAHAADAILY.COM

భద్రాద్రి కొత్తగూడెం

మహా పత్రిక

ANN తెలుగు

# గురుకుల సెక్రెటరీ నిర్వాకం పేద విద్యార్థులకు శాపం

- రాష్ట్రంలో 12 ఎస్సీ గురుకులాలలో ఇంటర్ విద్యకు సమాధి
- కాంట్రాక్ట్ ఉద్యోగుల తొలగింపు.. రోడ్డునపడ్డ కుంటుంబాలు
- జిల్లా ఆడిషనల్ కలెక్టర్ పిన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారికి వినతి
- పిడిఎస్‌యు తెలంగాణ రాష్ట్ర సహాయకార్యదర్శి వెంకటేష్,లక్ష్మణ్

**ఖమ్మం, మహా:** పేద విద్యార్థులకు ఉచిత వసతి, విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన గురుకుల విద్యావ్యవస్థను భ్రష్టుపట్టిస్తూ ఇంటర్ అడ్మిషన్స్ కళాశాలలను తొలగించడం, అదేవిధంగా గత 12 ఏండ్లుగా గురుకులాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను ఆదుకోవాలని నిర్ధాక్షణ్యంగా తొలగించడం దుర్మార్గమని తక్షణమే గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణిని తొలగించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత(పిడిఎస్‌యు) తెలంగాణ రాష్ట్ర సహాయకార్యదర్శి వెంకటేష్, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ డిమాండ్ చేశారు. *పిడిఎస్‌యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ గురుకులాల్లో ఇంటర్ విద్యను కొనసాగించాలని కోరుతూ సోమవారం గ్రీవెన్స్ డే లో అడిషనల్ కలెక్టర్ పిన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పి డి ఎస్ యూ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ లు మాట్లాడుతూ..ఈ గురుకులాల ద్వారా ఎంతోమంది పేద విద్యార్థులు ఉత్తమ ఫలితాలు 12 సాధిస్తున్నారన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో



చదువుకునే స్తోమత లేకనే ఎస్సీ గురుకులాల్లో చదువుకుంటున్నారు. అలాంటి విద్యార్థులకు ఇంటర్ విద్యను దూరం చేయడం సమంజసం కాదన్నారు. గురుకులాల్లో సెక్రెటరీ గా పనిచేసిన ఎవ్వరూ కూడా విద్యార్థులను విద్యకు దూరంచేసే ఇలాంటి దారుణ సంఘటనలకు పాల్పడలేదన్నారు. తక్షణమే గురుకుల సెక్రటరీ తొలగించాలని డిమాండ్ చేశారు. ముగ్గురు మంత్రులున్నటువంటి ఉమ్మడి జిల్లాలో కూసుమంచి, సత్తుపల్లి, భద్రాచలం కేంద్రంగా ఉన్నటువంటి ఇంటర్ గురుకులాలను తొలగించడం దారుణమని మంత్రులు నిద్రపోతున్నారా? అని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా మూసివేసిన 12 ఎస్సీ గురుకులాల్లో విద్యను కొనసాగించాలని, తొలగించిన కాంట్రాక్ట్ ఉద్యోగులను విదుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా నాయకులు సందీప్ ప్రసాద్, పేరాల వెంకటేష్, అనిల్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యత లేని కాంగ్రెస్ సర్కార్ వైఫల్యమే



**ఇల్లెందు , మహా:** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడికి కొందరు కాంగ్రెస్ నాయకులు ప్రయత్నించగా అడ్డుకున్న బిఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ గుండాల దాడి పోలీసుల లాఠీచార్జ్ ని ఉమ్మడి ఖమ్మం జిల్లా భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక సభ్యులు మాజీ జిల్లా అధ్యక్షులు దిండిగాల రాజేందర్ తీవ్రంగా ఖండించారు. సోమవారం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భారత రాష్ట్ర సమితి నాయకులపై దాడులు పరిపాటిగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాంపు కార్యాలయం పై దాడికి యత్నించిన కాంగ్రెస్ గుండాలను వదిలిపెట్టి అడ్డుకున్న బిఆర్ఎస్ నాయకులపై లాఠీ చార్జి చేయడం అనేది హేయమైన చర్య అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం గద్దనెక్కినప్పటి నుంచి అన్యాయాన్ని ఎదిరించిన ప్రతిచోట పోలీసులతో లాఠీచార్జీ చేయిస్తుందని, మొన్న లగచర్లలో అమాయక గిరిజనులపై లాఠీచార్జి చేయడంతో పాటు, హైదరాబాద్ సెంటర్ యూనివర్సిటీ భూముల వేలాన్ని కూడా అడ్డుకున్న విద్యార్థులపై కూడా పోలీసులతో లాఠీచార్జి చేయడంఅనేది బాధ్యతలేని సర్కారు వైఫల్యం అని మండిపడ్డారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి పోలీసులతో పరిపాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ప్రజలందరూ గమనిస్తున్నారని భవిష్యత్తులో తగిన రీతిలో కచ్చితంగా సమాధానం చెప్పి తీరుతారని హెచ్చరించారు.

## ఐక్య ఉద్యమాల ద్వారా నే అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ సమస్యలు పరిష్కారం



**కామేపల్లి, మే 26 మహా:** దేశంలో ఐసీడియస్ పరిరక్షణ ద్వారా మతా శిశు సంక్షేమం గా ఉండాలి అంటే కేంద్రాలలో అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ భద్రత తో ఉండాలని హక్కులు కోసం ఐక్య ఉద్యమలు ద్వారా సమస్యలు పరిష్కారం సాధ్యమని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నర్సింహా రావు అన్నారు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ స్థాయి అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ అసోసియేషన్ కార్యకర్తల శిక్షణా తరగతులు మండలంలోని గోవింద్రాల బంజర లో సోమవారం జరిగాయి,ఈ శిక్షణా తరగతుల్లో పాల్గొన్న సింగు నర్సింహా రావు మాట్లాడుతూ,1975 లో దేశంలో ఐసీడియస్ ను ఏర్పాటు చేసి మాతా, శిషు సంరక్షంగా ఉండాలని దేశంలో పుట్టిన ప్రతి బిడ్డా ఆరోగ్యం గా ఉండాలని గర్భిణీ శిశు మరణాలు లేని దేశం గా అభివృద్ధి కావాలి అనే సంకల్పం తో కృషి చేస్తున్న అంగన్వాడీ టీచర్, హెల్పేర్ కృషి ఫలితంగా మరణాలు శాతం తగ్గింది అని అన్నారు.50ఏళ్ళు గా అంగన్వాడీ టీచర్స్ గా వర్కర్స్ పని చేస్తున్న గౌరవ వేతనం పేరుతో చాలి చాలని వేతనం తో శ్రమ దోపిడీ చేస్తున్నారు అని ఆరోపించారు. ఎన్నో రకాల అదనపు పనులు టీచర్స్ పై మోపుతున్నారని ఆన్ లైన్ పేరుతో 24 గంటలు పని మోపుతున్నారని తక్షణమే అదనపు పనులు రద్దు చెయ్యాలని అన్నారు.ఈ తరగతులు లో అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నరాటి ప్రసాద్ మాట్లాడుతూ .అంగన్వాడీ టీచర్లను హెల్పర్ లను ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించి,కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని బేసిక్ పే వేతనాలు అందించాలని పి ఎఫ్, గ్రాడ్యూటీ, ఆరోగ్య బీమా, ఇన్సూరెన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ కార్యదర్శి సి హెచ్ సీతామహాలక్ష్మి, ఝాన్సీ, ఆదిలక్ష్మి, నాగబసవమ్మ, జానకి, మరియమ్మ ,లక్ష్మి, ఉషా, తదితరులు పాల్గొన్నారు.

## శెట్టిపల్లి గ్రామానికి బస్సు రావడంతో హర్షం

**ఇల్లెందు, మహా:** సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా అనుబంధ సంస్థ ప్రగతిశీల మహిళా సంఘం( పి ఓ డబ్ల్యూ )ప్రగతిశీల యువజన సంఘం( పి వై ఎల్) ఆధ్వర్యంలో పల్లెలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని దశలవారీగా ఆందోళన నిర్వహించడం జరిగింది. మాస్ లైన్ అనుబంధ సంస్థ ఉద్యమ ఫలితంగా నేడు ఏజెన్సీలోకి ఆర్టీసీ సౌకర్యం కలిగిందని సోమవారం కొమరారంలో పార్టీ ముఖ్యుల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ జనరల్ బాడీ లో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి నాయిని రాజు.పార్టీ జిల్లా నాయకులు బుర్ర వెంకన్న పాల్గొని మాట్లాడుతూ గుండాల మండలంలోని ఇసిరి వేయబడ్డ శెట్టిపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు వెళ్లడంతోటి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు, ధర్మపురం .ధర్మారం తండా. మాదారం చీమలపాడు . రాఘుబోయిన గూడెం .ఎల్లన్న నగర్.ఇంకా తదితరి గ్రామాలకు పల్లె వెలుగు బస్సు సర్వీసును ఏర్పాటు చేయాలని వారి ఈ సందర్భంగా డిమాండ్ చేశారు లేని పక్షంలో మరల ఉద్యమానికి పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పివో డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఎదలపల్లి సావిత్రి, మండల సహాయ కార్యదర్శి బిచ్చ, బుర్ర రాఘువులు అజయ్ దేవ కోటేష్ భాష ఇంకా తదితరులు పాల్గొన్నారు.



# గర్భస్రావాల ముఠాలు

**ఖమ్మం, మహా:** పుట్టకముందే ప్రాణాలు పోతున్నాయి. కన్నీటి వెనుక వ్యాపారాలు దాగున్నాయి. ఖమ్మం జిల్లాలో నిబంధనల్ని పక్కనబెట్టి లాభాల కోసం నడుస్తున్న లింగ నిర్ధారణ గర్భస్రావ ముఠాల ఎన్నెన్నో ... మానవతా విలువల్ని త్రోసిపుచ్చిన వ్యాపార విధానం... వ్యవస్థికంగా ఆడబిడ్డల అస్తిత్వాన్ని కొల్లగొడుతోంది. చట్టాలున్నా, నిబంధనలున్నా... అవన్నీ అపహాస్యం అయ్యేలా వ్యవహారాలు జరుగుతున్నాయి. ఒక ముఠా - ఒక మిషన్ - ఒక మృత్యుఝుంఝూవాతంలా మారిన స్కానింగ్ సెంటర్లు, నర్సింగ్ హోములు, ప్రైవేట్ ఆసుపత్రులు కలిసిపోయిన రక్త చరిత్రను ఇది వెల్లడిస్తోంది. లింగ నిర్ధారణ చట్టపరంగా నిషేధించబడిన ప్రక్రియ. అయినా ఖమ్మం జిల్లాలో ఈ చట్టాన్ని అవమానిస్తూ స్కానింగ్ సెంటర్లు, నర్సింగ్ హోములు, ప్రైవేట్ ఆసుపత్రులు లింగ నిర్ధారణ ప్రక్రియను బహిరంగంగా నిర్వహిస్తున్నాయి. నగరం నుంచి గ్రామాల వరకూ, ఒక్కోచోట కనీసం రెండు నుంచి ఐదు వరకూ సెంటర్లు నిబంధనలు తొక్కేస్తూ గర్భవతి మహిళలను 'ఆడ మగ' అని తేల్చేస్తున్నాయి. ఇది కేవలం చట్టల ఖండన మాత్రమే కాదు - నైతిక విలువల చరిత్రకే చెరగని మచ్చగా నిలుస్తోంది.

## స్కానింగ్ బల్లపై నిర్ణయమవుతున్న పసిబిడ్డల భవిష్యత్...

ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా దాదాపు 1000పైగా హాస్పిటల్స్ ఉన్నప్పటికీ 300 స్కానింగ్ సెంటర్ లో ఉన్నాయి. ఒక గర్భవతి స్కానింగ్‌కు వచ్చినప్పుడు అక్కడి సిబ్బంది 'మీకు మగబిడ్డ కావాలా, ఆడబిడ్డా?' అని నేరుగా అడగడం మొదలవుతుంది. ఇది అధికారికంగా గర్భపరీక్ష కాదు - ఇది లింగ నిర్ధారణకు తెర వెనుక నడిచే అసభ్య చర్చ. 'ఆడ' అని తేలితే వెంటనే 'సురక్షితంగా తొలగించేస్తాం... ఎవరికీ తెలియదు' అంటూ భరోసా ఇస్తారు. అందుకు రూ.20 వేలు నుంచి రూ.50 వేలు వసూలు చేస్తారు. బాధితుల నిరుద్యోగాన్ని, పేదరికాన్ని, కుటుంబ ఒత్తిడిని మిషన్ లాగా ఉపయోగించుకుంటున్నారు. ఒకవేళ కుటుంబం లోతైన ఆర్థిక కష్టాల్లో ఉన్నా... గర్భస్రావానికి తాము తక్షణమే చెల్లింపు చేయగలమంటూ రుణ సాయం గానీ, శాశ్వతంగా తగ్గింపులు గానీ చూపిస్తూ ప్రలోభపెడతారు.

## ప్రత్యేక దర్యాప్తు... చట్ట అమలు అవసరం...

ఈ ముఠాలపై పూర్తి స్థాయి విచారణ జరిపే ప్రత్యేక



దర్యాప్తు కమిటీ నియమించడం ఇప్పటికీ అత్యవసరం. బాధ్యులపై కఠినమైన న్యాయపరమైన చర్యలు తీసుకోకపోతే... ఇది మానవతా హత్యలకి మారుతుంది. స్కానింగ్ కేంద్రాల లైసెన్సుల పునఃపరిశీలన, గర్భస్రావాల నమోదుల తనిఖీలు, నర్సింగ్ హోముల కార్యకలాపాలపై బహిరంగ పర్యవేక్షణ, నిఘా శాఖల సమన్వయం... ఇవన్నీ తక్షణమే అమలు కావాలి. లేకపోతే 'ఆడబిడ్డగా పుట్టడమే నేరంగా మారే సమాజం'గా మనం నిలబడాల్సి వస్తుంది. ఖమ్మం, సూర్యాపేట, నకిరేకల్, నల్గొండ, వరంగల్ నగరాలు ఇలా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పలు ప్రైవేటు ఆసుపత్రులు, స్కానింగ్ కేంద్రాలు నిబంధనలను తుంగలో తొక్కుతూ కడుపులోని మానవ జన్మలను దురాలోచనలతో చంపుతున్న వాస్తవాలు వెలుగులోకొస్తున్నాయి. గర్భిణుల బలహీనతను ఆసరాగా చేసుకొని___ తమ కుటుంబాల్లో మగబిడ్డ కోరికను ఎత్తి చూపుతూ... ఆడబిడ్డ అని తెలిసిన వెంటనే అబార్షన్లు చేస్తూ, వారికి ప్రాణహానిని కలిగిస్తున్న దారుణ దృశ్యాలు నిత్యసాధారణంగా మారాయి.సూర్యాపేట జిల్లా మోతె మండలానికి చెందిన అనూష అనే మహిళ దారుణ ఉదాహరణ. ఇద్దరు ఆడబిడ్డల తల్లైన అనూష మగబిడ్డ ఆశతో స్కానింగ్ కోసం నకిరేకల్ ప్రాంతానికి వెళ్లింది. అక్కడ ఓ ఆర్ఎంపీ స్కానింగ్ చేసి "ఆడబిడ్డ" అని తెలిపాడు. వెంటనే బంధువులు అబార్షన్ చేయమని ఒత్తిడి తేవడంతో, ఆమెను సూర్యాపేటలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యం విఫలమై, ఖమ్మంలో చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. ఈ ఘటనతో ఆర్ఎంపీ పరారయ్యాడు.* మాఫియా ముసుగులో మానవత్వం హత్య:ఖమ్మం జిల్లా చుట్టుపక్కల గ్రామాల్లో, పట్టణాల్లో ప్రైవేట్ ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లు నిబంధనలు ఉల్లంఘిస్తూ లింగ నిర్ధారణ నిర్వహిస్తున్న ప్రక్రియ భయంకర స్థాయికి చేరింది. ఇవి కనిపించకుండా నడుస్తున్న ముఠాలు - మహిళలను లక్ష్యంగా చేసుకొని, వారి అశక్తతను లాభాలుగా మార్చుకుంటున్నాయి. ఒకవైపు శిశు హత్యను తప్పు అంటూనే, మరోవైపు వీటిని పట్టించుకోని యంత్రాంగం అభద్రతకు మార్గం వేసింది.ప్రతి ఊర్లో కనీసం రెండు నుంచి ఐదు స్కానింగ్ సెంటర్లు ఉన్నట్లు సమాచారం. వీటిలో కొన్నింటికి అధికారిక లైసెన్సులు లేకపోయినా, వేరే పేరుతో కొనసాగిస్తున్న వాస్తవం బయటపడుతోంది. “మీకు మగబిడ్డ కావాలా, ఆడబిడ్డా?” అనే ప్రశ్నతో ప్రారంభమయ్యే ఈ కుక్రత్యం - ‘ఆడ’ అన్న వెంటనే ‘సురక్షిత గర్భస్రావం’ పేరుతో నరకాన్ని రుచి చూపుతోంది

## మృత్యుయంత్రాలు, నిధుల మూలాలు

**ఈ కార్యకలాపాల్లో ఆసుపత్రి యజమానులు, స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు, మహిళా సిబ్బంది, ఆర్ఎంపీలు, మధ్యవర్తులు కలిసి ఒక ముఠాగా మారిపోయారు. గర్భిణి మహిళలు క్లినిక్‌కి అడుగుపెడితే ఆమెను స్కానింగ్‌కి పంపే మధ్యవర్తులొచ్చిపోతారు. స్కానింగ్ అయిపోగానే, తేలికగా చెప్పే మాట – “ఆడ బిడ్డరా... తొలగించేద్దాం”. ఈ ప్రాసెస్‌లో అందరికీ వాటా ఉంటుంది. స్కానింగ్ డాక్టర్‌కు, ఆపరేషన్ చేసిన వారికి, మావిడ మాదిరి వ్యవహరించే మధ్యవర్తికి... చివరికి మందుల సరఫరాదారునికీ!**

## విఫలమైన దాడులు – తిరిగొచ్చిన కేంద్రాలు

**2019లోనుంచి ఇప్పటి వరకూ ప్రభుత్వ వైద్యాధికారులు, పోలీసులు సంయుక్తంగా కొంతమేర దాడులు నిర్వహించారు. కొన్ని స్కానింగ్ సెంటర్ల లైసెన్సులు రద్దయ్యాయి. కొన్నింటిని మూసేశామని అధికారికంగా ప్రకటించారు. కానీ అవే కేంద్రాలు నెలల వ్యవధిలో కొత్త పేర్లతో మళ్లీ తెరపైకి వచ్చాయి. యజమానులు మారలేదు – పేర్లు మారాయి. వ్యవస్థ దారుణంగా విఫలమైంది. ఇది కేవలం నిబంధనల అటకెక్కింపు కాదు – నేరస్తులకి రాజకీయ రక్షణ ఉన్న సంకేతం. నిబంధనలను పటిష్టంగా అమలు చేయాల్సిన నిఘా వ్యవస్థ, అధికార యంత్రాంగం చట్టాల ముందు చేతులెత్తేసింది.**

## వైద్యశాఖ నిష్క్రియ – నిఘా గాలికొదిలివేత

**జిల్లాలో లింగ నిర్ధారణ నిలుపుదల కోసం పి సీ పి ఎన్ డి టి చట్టం ప్రకారం ప్రతి స్కానింగ్ సెంటర్‌కి వినియోగ గమనికలు, పరికరాల వినియోగ లాగ్‌షీట్లు పరిశీలించాలి. కానీ ఖమ్మాలో అలాంటి పర్యవేక్షణ లేదు. దాదాపు అన్ని కేంద్రాల్లోనూ చట్టం చెప్పిన రికార్డుల నిర్వహణ లేదు. ఫారాలయ నిబంధనలు లేకుండానే స్కానింగ్‌లు జరుగుతున్నాయి. జిల్లా వైద్యాధికారులు చేతులెత్తేశారు. ఉన్నతాధికారులకు నివేదికలు ఇచ్చినట్లు చెబుతూ కాలయాపన చేస్తున్నారు. పత్రికల్లో వచ్చిన వార్తలే చర్యలకి ఆధారం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు.**


మహా పత్రిక
ANN తెలుగు


# గ్రామకంతం స్థలంపై రాజకీయ నీలి నీడలు

- వల్లాపురంలో ప్రభుత్వ స్థలంమంటూ గ్రామ కంతం లో బోర్డు పెట్టించిన అధికారులు
- ప్రభుత్వపరంగా రికార్డులు లేకపోవడంతో ఇరుకునపడ్డ అధికారులు
- కోర్టు నోటీసులతో తలపట్టుకున్న అధికారులు.. ఏం చేయాలో తెలియక అయోమయంతో అధికారులు
- స్థలం వ్యక్తితో రాయబారాలు

**ముదిగొండ మే 26 మహా:** ప్రభుత్వ స్థలంమంటూ పరిశీలన చేయకుండా,రాజకీయ ఒత్తిడి, ఉన్నతాధికారుల మాటల విని మండల అధికారులు అతి ఉత్సాహం ప్రదర్శించి గ్రామ కంతం స్థలంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటుచేసి తీర రికార్డులు పరిశీలించగా ప్రభుత్వపరంగా ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో సదరు వ్యక్తి కోర్టుకు వెళ్లి మధ్యంతర స్టే తీసుకొచ్చి,ఆ అధికారులకు కోర్టు నోటీసులు పంపించడంతో వారి మెడకు గ్రామకంతం ఉచ్చు (చిచ్చు) బిగిసిన విషయం ఇటీవల కాలంలో చోటుచేసుకుని, ఆలస్యంగా వెలుగులోకి వచ్చి, చర్చనీయాంశంగా మారిన సంఘటన మండలపరిధిలో వల్లాపురంలో జరిగింది.వివరాలు ఇలా.... వల్లాపురం గ్రామంలో వందేళ్ల క్రితం నుండి,ఓ ప్రైవేటు వ్యక్తికి ఏడుకుంటలు స్థలం ఉన్నది. ఈస్థలంపై,ఆ వ్యక్తికి పూర్తి అధికారాలు ఉన్నాయి. ఆస్థలంలో మోట బావి ఉన్నదని స్థానికులు చెప్తున్నారు. నాటి గ్రామ ప్రజల దాహార్తి నిమిత్తం, వితరణ స్వభావంతో కలిగిన,ఆ వ్యక్తి మోటబావి నీళ్లను వాడుకోమని చెప్పడంతో గ్రామస్తులు బావి నీళ్లలో అవసరానికి వాడుకునేవారు.రాను,రాను మోటబావిలో నీళ్ల ఇంకిపోయి, గ్రామస్తులకు పెద్దగా అవసరం లేకపోవటంతో మోటబావిని,స్థలం యజమానే పూడ్చారు.ఆస్థలం జనవాసాల మధ్య ఉండటంతో సమీపాన ఉన్న కొందరు ట్రాక్టర్లు పెట్టుకునేవారు. కాగా,యజమాని బావి సమీపానున్న మరో వ్యక్తికి స్థలాన్ని విక్రయించడం జరిగింది.దీంతో ఆ వ్యక్తి కూడా స్థలంపై పూర్తిస్థాయిలో హక్కులు కలిగి ఉన్నారు.ఈవిషయం తెలిసిన గ్రామానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల వారు.ప్రధానంగా రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అనుచరుడుగా, చెప్పుకునే ఓ వ్యక్తి కావాలనే రాజకీయంగా, ఉన్నతాధికారుల ఒత్తిడితో, మండల అధికారులపై తీసుకురావడంతో ఆస్థలంపై పరిశీలన చేయకుండా మండల రెవెన్యూ, పంచాయతీరాజ్,గ్రామ పరిపాలన అధికారి క్షేత్రస్థాయిలో స్థలాన్ని సందర్శించి ప్రైవేటు భూమిలో,ప్రభుత్వ భూమిగా హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు.దీంతో ప్రశాంతంగా ఉన్న గ్రామం రాజకీయ నాయకులు,అధికారుల చేష్టలతో ఆందోళనగా మారింది.తదినంతర పరిణామాల మధ్య స్థలం వ్యక్తి,ఆ స్థలంపై ప్రభుత్వపరంగా ఎలాంటి




అధికారాలు ఉన్నాయని అధికారులకు ఆర్టిఏ ద్వారా సమాచారం తెలుపమన్నారు. అధికారులు తర్జనభర్జనై ఏళ్ల తరబడి ఉన్న రికార్డులను జిల్లా,డివిజన్ మండల స్థాయి రెవెన్యూ కార్యాలయంలలో పరిశీలించిన,ఆ స్థలంపై ప్రభుత్వపరంగా ఎలాంటి రికార్డులు లభ్యం కాకపోవటంతో అధికారులు అయోమయానికి గుర్రై,ప్రభుత్వపరంగా ఎలాంటి రికార్డులు లేవని సదర స్థలం వ్యక్తికి సమాచారం ఇచ్చారు.నాస్థలాన్ని ప్రభుత్వ స్థలంగా మారుస్తున్నారని,ఏం చేయలేని స్తితిలో తనకున్న స్థలం ఆధారాలతో,కోర్టును స్థలం యజమాని ఆశ్రయించారు.దీంతో కోర్టు తనకు అనుకూలంగా తాత్కాలికంగా స్టే విధించింది.ఈస్థలం ప్రభుత్వ స్థలమే అని అనటానికి,ప్రభుత్వపరంగా ఎలాంటి ఆధారాలు ఉన్నాయని,వారం రోజుల్లోపు స్థలం సంబంధిత పత్రాలతో కోర్టుకు హాజరుకావాలని రెవెన్యూ,పంచాయతీ రాజ్ అధికారులకు కోర్టు నోటీసులు పంపించింది.ఆ అధికారులకు చెమటలు పట్టడంతో చేయాలో తెలియక తల పట్టుకున్నారు.ప్రైవేటు వ్యక్తి స్థలంలో ప్రభుత్వ స్థలం అనే పెట్టిన బోర్డును తొలగించడానికి వెళ్లిన పంచాయతీ సిబ్బందిని,స్థానిక అధికార పార్టీ రాజకీయ నాయకులు అడ్డుకొని పంచాయతీ కార్యాలయం ఎదుట ఆందోళన చేయటం విడ్డూరంగా ఉందని సర్వత్రా నిరసనలు వ్యక్తమయ్యాయి.ఈఆందోళన వెనక అధికారుల హస్తం ఉందని విమర్శలు వినిపించాయి. కాగా,కోర్టు నుండి నోటీసులు అందుకున్న తాహశీల్దార్, ఎంపీఓ,గ్రామ పంచాయతీ సెక్రెటరీ,సదర స్థలం వ్యక్తితో మధ్యవర్తుల ద్వారా రాయబారాలు,రాజీ యత్నాలు చేస్తున్నారని తెలిసింది.వందేళ్ళ నుండి ఉంటున్న స్థలం, ఆస్థలంలో ఉన్న బావిని 13 సంవత్సరాల క్రితం పూడ్చినప్పుడు లేని,సమస్య నేడు రాజకీయం చేస్తూ,తెరమీదికి తేవడం ఏంటని గ్రామస్తులు యోచిస్తున్నారు. అధికారులను ప్రశ్నిస్తూ ఆలోచనలలో పడ్డారు.

## ఆస్థలంలో ప్రైవేటు వ్యక్తితో సర్వే....

వల్లాపురంలో ఉన్న గ్రామ కంతం స్థలమును సర్వే చేయాలని తాహశీల్దార్ సర్వేయర్ కు చెప్పగా,ఆస్థలం గ్రామ కంతందని సర్వేయర్,సర్వేకు నిరాకరించడంతో తాహశీల్దార్ ప్రైవేట్ సర్వేయర్ ను తీసుకువచ్చి, ఆ స్థలాన్ని సర్వే చేయించడంతో స్థల సమస్య వివాదాస్పదంగా మారింది.ప్రభుత్వ సర్వేయర్ ఉండగా,ఆ స్థలాన్ని ప్రైవేటు సర్వేయర్ తో, తాహశీల్దార్ సర్వే చేయించడం పట్ల పలు అనుమానాలకు తావించింది.కాగా ప్రభుత్వ స్థలమైతే,ప్రభుత్వ సర్వేయర్ సర్వే నిర్వహించేవారు,ఆస్థలం గ్రామకంతం కావటంతో సర్వేయర్ సర్వే నిర్వహించలేదని ప్రజలు చెప్తున్నారు.అయినప్పటికీ తాహశీల్దార్ కు,ఆస్థలంపై,అంత శ్రద్ధ ఎందుకని పలువురు పుంకాను, పుంకాలుగా మాట్లాడుకుంటున్నారు. రెవిన్యూ పాలనపై పట్టులేని తాహశీల్దార్ ను ముదిగొండకు నియమించిన జిల్లా ఉన్నతాధికారులపై మండల ప్రజలు అగ్రవేశాలు వ్యక్తం చేస్తున్నారు.మండలంలో తాహశీల్దార్ విధి నిర్వహణ తీరు ఆందోళనకరంగా ఉందని మండల ప్రజలుతోపాటు,పాత్రికేయులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని రెవిన్యూ పాలనపై పట్టున్న తాహశీల్దార్ ను,ముదిగొండకు నియామకం చేయాలని మండల ప్రజానీకం ముక్తకంఠంతో డిమాండ్ చేశారు.

## పీసాకమిటి గ్రామ సభలను వ్యతిరేకించిన

# గిరిజన రైతులు

- వెనుతిరిగిన అధికారులు
- నష్టపిహారం అందించడంలో చవతిప్రేమ చూపిన అధికారులు
- కాలువ పనుల తో రైతులకు ఒరిగేది లేదంటున్న గిరిజనులు



**దమ్మపేట ,మే26 మహా:** సీతారామా ప్రాజెక్టు డిస్టిబ్యూటరీ కాలువ ల కోసందాదాపుగా 43 ఎకరాల భూ సేకరణ నిమిత్తం ఏర్పాటు చేసిన పీసా కమిటీ గ్రామ సభలను సోమవారం గిరిజన రైతులు అడ్డుకున్నారు. మండలంలోని జగ్గారం పంచాయతీ లో పీసా కమిటీ గ్రామ సభను అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ మాట్లాడారు.ఈ సీతారామ ప్రాజెక్టు కాలవల వలన రైతులకు మేలు జరగడం సంగతి దేవుడెరుగు ,కాని ప్రస్తుతం సన్న ,చిన్నకారు రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని గిరిజనులు ఆందోళనకు దిగారు.ఇప్పటికే జగ్గారం పంచాయతీ లో కాలువ ల కోసం దాదాపుగా 103 ఎకరాల కు పైగా పట్టా భూముల ను కోల్పోయిన పరిస్థితి ఉందన్నారు. అందుకు సంబందించి ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా నష్ట పరిహారం అందించ లేదని ఆవేదన చెందారు.దీంతో అధికారులు గ్రామ సభ నిర్వహించకుండా నే వెనుతిరిగారు.2019 నాటి భూ సర్వే చేసిన భూములకే పరిహారం అందలేదు.2019లో సీతారామా ప్రాజెక్టు ఎత్తిపోతలకు కాలువల నిర్మాణాలకు వ్యవసాయ సాగు భూముల నుండి భూముల ను సేకరించారు. పట్టాదారు రైతుల పుస్తకాల నుండి సేకరించిన భూములను తొలగించి ,సీతారామా పేరుతో పట్టాదారుగా రికార్డుల లో నమోదయ్యాయి. కానీ అట్టి భూములు దాదాపుగా 105 ఎకరాల వరకు చిల్లి గవ్వ నష్టపరిహారాన్ని చెల్లించలేదని గిరిజన రైతులు తమ గోడు వినిపిస్తున్నారు.

## సీతారామా డిస్ట్రిబ్యూటరీ కాలువలతో ఉపయోగం కన్నా ,నష్టాలు ఎక్కువ

జగ్గారం పంచాయతీ లో దాదాపుగా అధిక సంఖ్యలో రైతులు పామాయిల్ సాగుపైనే ఆధారపడి వ్యవసాయం కొనసాగిస్తున్నారు. సీతారామా ప్రాజెక్టు కాలువల నిర్మాణ పనుల వలన వరి సాగు చేసే రైతుల కు మాత్రమే ఉపయోగం. పామాయిల్ సాగుకు నీటి నిల్వలతో అంతగా ఉపయోగం లేదు. చెరువులు నిండి భూసారం పెరగడానికి నీటి నిల్వల పెరగటానికి వరి సాగు లేదు అంటూ గిరిజన రైతులు ప్రశ్నిస్తున్నారు.కార్యక్రమంలో గిరిజన నాయకులు ,భూ నిర్వాసితులు కారం శ్రీరాములు కట్ట ఏర్రప్ప కుర్సం చిన్న రాజు ఊకే వెంకటేష్. కల్లూరి రాజేష్. మడకం బోడప్ప, మాడివి బాలరాజు , కూరం రాజులు ,మీడియం రాములు, సీతారాం ప్రాజెక్టు ఎస్డిసి సబ్ కలెక్టర్ కార్తిక్ ,ఇరిగేషన్ డిఈ.ఏ ఈ. జెఈలు.,ఆర్ .ఐ వీరస్వామి ,జగ్గారం సెక్రెటరీ వెంకటేశ్వరావు తదితరులు భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

## నష్టపరిహారంపై చవతి ప్రేమ ...?

భూములు కోల్పోయిన రైతులకు ఎకరానికి 8 లక్షల నుండి 10 లక్షల వరకు నష్టపరిహారం అందిస్తామని ,ఆనాటి సీతారామా ప్రాజెక్టు అధికారులు కల్లబొల్లి మాటలతో గిరిజనులను మాయ చేశారని ఆరోపించారు. ఒక చోట ఒక రేటు ,మరొక చోట మరొక రేటు ఏంటని ప్రశ్నించారు. ఇదే జిల్లా కు చెందిన జూలూరుపాడు రెవిన్యూ పరిదిలో నష్టపోయిన గిరిజన రైతులకు ఎకరానికి 25లక్షల రూపాయల ను అందించినట్లు , బుగ్గపాడు రెవిన్యూ లో మరొక ధర అందించినట్లు తమ దగ్గర ఆధారాలు ఉన్నాయని గిరిజన రైతులు ప్రశ్నించారు. కేవలం జగ్గారం పంచాయతీ పైనే చవతి తల్లి ప్రేమ చూపడం సరైంది కాదన్నారు.ఆర్ధికంగా నష్టపోయాం.2019 నుండి పట్టాదారుగా తమ పేర్లను తొలగించడంతో రైతు బంధు పథకానికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు . అంతేకాదు రైతు భీమా ,రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలు ,బ్యాంకు లలో రుణమాఫీ వంటి వాటిని పొందలేక పోయామని రైతులు ఆవేదన చెందారు. మరొక ప్రక్కన సాగు భూమి మధ్యలో నుండి కాలువ పనులు చేయడంతో వ్యవసాయ సాగు కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## ఇల్లందు శాసనసభ్యులుకోరం కనకయ్య

**కామేపల్లి,మహా:** పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఇల్లెందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. సోమవారం కామేపల్లి సొసైటీ కార్యాలయం నందు రైతులకు విత్తనాలు ఎరువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు సంక్షేమ పథకాలన్నించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని రైతులు ఆర్థిక అభివృద్ధి సాధించాలని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ అధికారుల సలహాల మేరకు పంటలు సాగు చేసి దిగుబడులను సాధించాలని తెలిపారు. అనంతరం కామేపల్లి రైతు వేదికలో , సీఎం సహాయ నిధి రిలీఫ్ ఫండ్ చెక్కులను, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సుధాకర్ అధ్యక్షతన



జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. గత బిఆర్ఎస్ పాలకులు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దివాళ తీయించారని అందిన కాడికి మంత్రులు, ప్రజా ప్రతినిధులు దోచుకో ని తిన్నారని ఆరోపించారు. ఇది చాలదన్నట్లు ప్రభుత్వంపై అర్థం పర్థం లేని విమర్శలు చేస్తున్నారని అన్నారు. గత పాలకులు కుంభకోణాల్లో కూరకు పోయారని వారిని ఎవరు కాపాడలేరని వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్న ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగుల కోసం రాజీవ్ యువ వికాసం పథకం రూపొందించామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి.డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,ఎంపీడీవో రవీందర్, ఏవో తారా దేవి , ఎస్సై సాయి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# నేటి నుంచి కూసుమంచిలో ఆధార్ఈ సంతకం

- పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి..
- రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఆధార్ఈ సంతకం అమలు..
- త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్నట్లు ప్రకటించిన మంత్రి పొంగులేటి..

**కూసుమంచిమహా:** రెవిన్యూ శాఖలో మరో కీలక నిర్ణయం తీసుకుంది తెలంగాణ ప్రభుత్వం.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అనేక మార్పులు చేస్తూ, నూతన విధానాలను అమలు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. రెవెన్యూ శాఖ లో నూతన పథకానికి శ్రీకారం చుట్టింది. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో "ఆధార్ఈ సంతకం" అమలు చేసేందుకు సిద్ధమైంది. అందుకు గాను నెల రోజుల పాటు సీనియర్ అధికారులతో సమీక్ష నిర్వహించిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెవిన్యూ శాఖలో నూతన విధానానికి గ్రీన్ సిగ్నల్ ఇస్తూ అధికారికంగా ప్రకటన చేశారు. అందుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని మండలాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. పైలెట్ ప్రాజెక్టు మండలాల్లో నూతన విధానాన్ని అమలు చేసి, అతి త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అవినీతిని తగ్గించేందుకే నూతన విధానం..భూముల రిజిస్ట్రేషన్ విషయంలో అనేక అక్రమాలు జరుగుతున్నాయనేది అందరికి తెలిసిన విషయమే. అందుకే అవినీతి రహితంగా, పారదర్శకంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగించాలనే ఆలోచనతో తెలంగాణ ప్రభుత్వం, రెవెన్యూ శాఖ నూతన విధానాన్ని అమలు చేస్తున్నారు. అంతే కాకుండా అధికారులు, ప్రజల సమయాన్ని ఆదా చేయాలనే ఉద్దేశంతో ఆధార్ఈ సంతకం పథకాన్ని అమలు చేస్తున్నారు. ఈ విధానం ద్వారా వన్ పర్సెంట్ కూడా అవినీతి జరిగే అవకాశం ఉండబోదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. అంతే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే నెల 2వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువస్తున్న నేపథ్యంలో ఆధార్ ఈ సంతకం కూడా వీలైనంత త్వరగా రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి తీసుకువరావాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించడం జరిగింది. అధికారులకు ఆదేశించిన మంత్రి పొంగులేటి..సోమవారం సచివాలయంలో స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ ఐజీ తో కలిసి స్లాట్ బుకింగ్ విధానం, పని భారం అధికంగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు రిజిస్ట్రార్ల పోస్టింగ్, పదోన్నతి



పొందిన ఉద్యోగులకు పోస్టింగ్లపై సమీక్షించడం జరిగింది.స్లాట్ బుకింగ్తోపాటు రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయడంలో భాగంగా ఆధార్ఈ సంతకం ప్రవేశపెడుతున్నట్లు మంత్రి ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ తీసుకువస్తున్న నేపథ్యంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించడం జరిగింది. పఠాన్చెరువు, యాదగిరి గుట్ట, గండిపేట, సూర్యాపేట, జడ్చర్ల, మహబూబ్నగర్, వనపర్తి, గద్వాల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు అదనంగా ఎస్ ఆర్ వోలను నియమించడం జరిగింది. అవినీతికి దూరంగా ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ ప్రభుత్వ పేరు ప్రతిష్టలు పెంచేవిధంగా సబ్ రిజిస్ట్రార్ల పనితీరు ఉండాలని సూచించారు.

## పైలెట్ ప్రాజెక్టుగా కూసుమంచి...

తెలంగాణ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ విషయంలో నూతనంగా ప్రవేశపెట్టిన "ఆధార్-ఈ సంతకం" ప్రక్రియను అమలు చేసేందుకు రాష్ట్రంలో రెండు మండలాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ముందుగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఆధార్-ఈ సంతకం కార్యక్రమానికి అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రక్రియ తక్షణమే అమల్లోకి తీసుకువస్తున్నామని ప్రకటించారు. ఈ మండలాల్లో అమలు తీరును భట్టి అతి త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. దీంతో రిజిస్ట్రేషన్ విషయంలో కూసుమంచి మండలం రైతులకు, ప్రజలకు మేలు జరిగినట్లేనని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# దివ్యాంగుల సమస్యలను జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన ముజాహిద్

**ఇల్లెందు , మహా:** సాజన్ ఇల్లేందు మండల పట్టణ దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్ సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన గ్రీవెన్స్ డే లో జిల్లా జాయింట్ కలెక్టర్ దృష్టికి దివ్యాంగుల సమస్యలను తీసుకెళ్లారు. వికలాంగుల సమస్యల పైన ముఖ్యంగా 14 నెంబర్ బస్తీకి చెందిన రాజేష్ లోద్ అదేవిధంగా రవి వీరికి బ్యాటరీ బండ్లు లేకపోవడం వల్ల బ్యాటరీ బండ్ల కోసం దరఖాస్తు పెట్టుకోవడం జరిగింది. జాయింట్ కలెక్టర్ వారం పది రోజుల్లోనే శాంక్షన్ చేస్తామని హామీ ఇచ్చారని ముజాయిద్ తెలిపారు. అదేవిధంగా బల్లెం సరోజ సుదిమల్ల వీరికి ఒక మానసిక వికలాంగ బాలుడు ఉన్నాడు వీరుఇందిరమ్మ ఇల్లు కు దరఖాస్తు చేసుకోవడం జరిగింది వీరికి కూడా శాంక్షన్ చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారన్నారు. అయితే గుండాలకు చెందిన కమల వీరికి సదరం సర్టిఫికెట్ లో పర్సంటేజ్ తక్కువ పడటం వల్ల ఫిబ్రవరి నెల తర్వాత కలవమని చెప్పారనీ, అదేవిధంగా రాజీవ్ నగర్ తండ కు చెందిన రామ్ చరణ్ కు పెన్షన్ ఆగిపోవడం వల్ల వారికి సదరం రీస్ స్లాట్ బుక్ చేయడం జరిగిందన్నారు.వీరికి కూడా త్వరలో క్యాంపుకు పిలవడం జరుగుతుందని కలెక్టర్ కార్యాలయం అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఎంకన్న నరసయ్య శీను కుంజ హైమావతి రాజేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# సేవాసమితి సభ్యులతో సమీక్ష సమావేశం



**ఇల్లెందు , మహా:** జూన్ 2న జెకె కాలనీలోని బ్లాక్ డైమండ్ స్టేడియం నందు నిర్వహించే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని సేవ సమితి అధ్యక్షురాలు వి రమ కోరారు. సింగరేణి సేవా సమితి సభ్యులతో వై.సి.ఓ.ఎ క్లబ్ నందు సోమవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ జూన్ 2 న జరిగే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ ఉత్సవాలలో భాగంగా సింగరేణి యాజమాన్యం నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు, సేవా స్టాల్స్, తెలంగాణా పరుగు మొదలగు వాటిలో సేవా సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ జీవి మోహన్ రావు, సీనియర్ పర్సనల్ అధికారి సాయి స్వరూప్, సేవా కార్యదర్శి సులక్షణ ఇతర సేవా సమితి సభ్యులు, సింగరేణి స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

# గౌడ వసతి గృహం శంఖుస్థాపనకు తరలిరావాలి

**నేలకొండపల్లి, మే 26 మహా :** ఖమ్మం జిల్లా, రఘునాధపాలెం లో గౌడ వసతి గృహం నిర్మాణ శంఖుస్థాపన కు అధిక సంఖ్యలో తరలిరావాలని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తి నెహ్రూ గౌడ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సోమవారం జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు... ఈ నెల 29 న రఘునాధపాలెం లో అంగరంగ వైభవంగా కార్యక్రమం ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గౌడ సంఘం బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. ఇటీవల మృతి చెందిన కాసాని వెంకన్న కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి మార్కం లింగయ్య, బొల్లగాని శ్రీనివాస్, వంశీ, జెర్రిపోతుల సత్యనారాయణ, ఎడవల్లి హుస్సేన్, పోలంపల్లి నాగేశ్వరరావు, చింతలపాటి భాస్కర్, కాసాని సతీష్, బొమ్మగాని పుల్లయ్య, గుండు మహేష్, ఎడవల్లి వెంకటేష్, గుణగంటి రామ్మూర్తి బండి పహులత తదితరులు పాల్గొన్నారు.

